# కోరిగోల

కె. విజయలక్ష్మి

**మొదటిసారిగా కృష్ణప్రసాద్ మా యింటికి వచ్చినప్పుడు చేస్తున్న పనిని ఆపి, గబగబా హాలులోకి పరిగెత్తిన మాట వాస్తవమే కానీ - రెండోసారి అతనిని చూడాలంటేనే ఏదోలాగా అన్పించింది నాకు.**

'ఫస్ట్ ఇంప్రషన్' ఆ 'ఏదోలా' ఫీలవ్వడాన్కి కారణం కావచ్చు.

"విజయా... విజయా..." హాల్లోంచి ఆయన గావుకేకలు పెట్టేస్తున్నారు. మొదటి సారి అతను వచ్చినపుడూ ఇలాగే అరిచారు. అపుడు నవ్వొచ్చింది కానీ ఇప్పుడు విసుగేస్తోంది–

"కృష్ణ ప్రసాద్ వచ్చాడు" గుమ్మంలోంచి తొంగి చూస్తూ అన్నారు.

"అయితే మాత్రం... ఏమిటా హడావుడి-? అతను మీకు ఫ్రెండా? నాకా?... వస్తాను పదండి..." బట్టలు తీసుకుని బాత్ రూమ్‌లోకి వెళ్ళిపోయాను. నిజానికి మనిషిలోని ఉత్సాహాన్ని అలా నీరు కార్చేయడం నా పద్ధతికి విరుద్ధం కానీ నా ప్రవర్తనకు పూర్తి కారణం... కృష్ణప్రసాదే?

ఆనాడు... మొదటి సారిగా అతనినిచూసినప్పుడు నవ్వొచ్చింది నాకు- ఎంతో అందగాడనీ పెద్ద పెర్సనాలిటీ అని ఈయన పదే పదే అంటుండటంవల్ల, నా వూహలో ఆ పొడుగు అలా అలా ఎక్కువై, దాని అందం మరింత కలిసి, ఒక రచయిత్రి రాసే కథానాయకుడు నా ఊహలో వచ్చేవాడు కానీ... కృష్ణ ప్రసాద్ ఆ విధంగా లేడు. పొడుగ్గానే ఉన్నా, తగిన లావు లేడు- తెల్లగా ఉన్నా అతని ముఖంలో అంత అందమేం కన్పించలేదు. మొత్తంమీద అనాకారి కాకపోయినా, మనిషిని నిలబెట్టే అందగాడేం కాదు.

పరస్పర పరిచయాలూ, కాఫీలు అయ్యాక "మరి ఇంత ఫ్రెండ్సని చెప్పుకుంటున్నారు కదా- పెళ్ళికెందుకు రాలేదు?" అని అడిగాను.

"అదేనండీ మా బాధ! పెళ్ళికి వారం రోజులు ముందు వరకూ జంట కవుల్లాగా తిరిగాం– సరిగా ఆటైముకి ఏదో ట్రైనింగ్ అంటూ మద్రాస్ తరిమేసారు మా కంపెనీ వాళ్ళు- ఏం చేస్తాం – తప్పించుకోలేంకదా. ఒకరి మోచేతినీళ్ళు తాగుతూ బ్రతికే వాళ్ళం."

మాట్లాడిన అరగంటలోనూ కృష్ణప్రసాద్‌లో నేను కనిపెట్టగలిగినవీ, ముఖ్యంగా నాకు నచ్చనవీ రెండే రెండు గుణాలు ఉన్నాయి.

మొదటిది అవసరమైన దానికన్నా ఎక్కువ దర్పం మాటల్లో ప్రదర్శిస్తాడు. అది ఎదుటి మనిషిని ఆకర్షించడానికి పనికి వస్తుందన్న ఊహ, అతని ప్రవర్తనలో కన్పించింది.

రెండోది–అన్నింటికీ అవసరమైనా–అనవసరమైనా పెద్దగా నవ్వడం. అతను ఎందుకు నవ్వుతాడో, నవ్వుతున్నాడో అర్థం కాలేదు నాకు. మొత్తంమీద అతను ఉన్న గంటలో ఏభై అయిదు నిమిషాలు అతను మాట్లాడితే–మిగిలిన ఐదు నిమిషాలు నేను మాట్లాడాను. మా వారు ఒక ప్రేక్షకుడిలా, తనకు ప్రత్యేకంగా ఒక స్వరం అంటూ ఉందని అది తన భావాల్ని చెప్పడాన్కి పనికి వస్తుందనీ మర్చిపోయినట్లు తోచింది నాకు. కృష్ణప్రసాద్ మాట్లాడిన దానికల్లా అవునన్నట్లు తలఊపడం చూస్తే ఇంకో గంట అతను ఉంటే ఈయన మెడలు ఇగకు పట్టేస్తాయేమోనన్న భయం వేసింది నాకు. నా భయం గ్రహించిన వాడిలాగా 'వస్తానండీ' అంటూ పైకి లేచాడు, 'మంచిది రేపు మా యింటికి భోజనాన్కిరావాలి" అంటూ నేనూ పైకి లేచాను.

"అలాగే తప్పకుండా వస్తానులెండీ– కానీ-ఇవాళ్టికి మా వాడికి మీరు పర్మిషన్ ఇవ్వాలి."

"అదేమిటి ఆయన అలా చెప్పారేమిటి–? అయినా... మీ ఫ్రెండ్‌కే కానీ ఆయన భార్యనైనందుకు నాకు అక్కర్లేదా డిన్నర్?"

"ఎంత మాటన్నారండీ...అదేం లేదు నేను ఇంకా వారం రోజులుంటానన్న సంగతి మర్చిపోయారా? సన్‌డే అప్సరాలో ఉభయులకూ డిన్నర్..." అంటూ మావారి చేయి



పట్టుకుని వీధివైపు నడిచాడు.

'వస్తాను విజయా. నేను వచ్చేసరికి కాస్త ఆలస్యం కావచ్చు. భోజనంచేసి — పడుకో...'' అంటూ అతనితో నడిచారు.

వచ్చిన అతిథిని గుమ్మందాకా సాగనంపడం మర్యాదలక్షణం కాబట్టి వారి వెనక నేనూ అతని కారువరకూ వెళ్ళాను.

జేబులో చేయిపెట్టి 'కీ' బయటికి లాగబోతూండగా, కర్చీఫ్, దాన్తో ఒక పాకెట్టు అతనిజేబులోంచి కింద పడ్డాయి— ''అరే...' అంటూ వంగుని పాకెట్టుతీస్తూ ఒకసారి నావైపు చూసాడతను. అప్పటికే నాకు వొళ్ళు జలదరించినట్లయింది— ''వస్తాను— లోపల స్టౌమీద గిన్నె ఏమయిందో'' అంటూ గబగబా లోపలికి వచ్చేసాను. ఇరవైనాలుగ్గంటలూ జేబులో అవిధంగా అవిపెట్టుకు తిరిగే అతనిపట్ల ఎవరికైనా గౌరవం ఎలా ఉంటుందో అర్థంకాలేదు నాకు.

''ఏమిటలా వెళ్ళిపోయావు— మేనర్సు తెలీకుండా—'' తెల్లవారుగట్ల ఇంటికి వచ్చిన శ్రీవారి చిందులవి.

''ఎలాంటి వాళ్ళకి గౌరవం ఇవ్వాలో నాకు బాగా తెల్సులెండి''

''ఏమిటి తెల్సిపోయింది అతని గురించి.''

''ఏం నాచేత చెప్పించాలనా ?'

''అవును... ఏదో పనిమీద గవర్నమెంట్ హాస్పిటల్‌కివెళ్తే అక్కడ ఊరికే పడుంటే ఒక పాకెట్ తెచ్చుకుంటే—తప్పా ?''

''అతను చెప్పమన్నాడా ఈ సంజాయిషీ''

''నీకు సంజాయిషీ ఇవ్వాల్సిన ఖర్మ అతనికేమిటి ?''

''అయినా అతని తరుపు వకాల్తా పుచ్చుకుని వాదించాల్సిన అవసరం మీకేమిటి ?''

ఈవిధంగా అతని మూలంగా మొదటిసారిగా మా యిద్దరి మధ్యా పచ్చగడ్డి భగ్గుమంది. మర్నాటికే మర్చిపోయిన ఈకలహాన్ని గురించి నేను బాధపడలేదు కానీ వరుసగా రాత్రుళ్ళు ఇంటికిరాని ఈయన ప్రవర్తన, దానికి కారకుడైన ఆ మనిషి గుణం...మెల్లగా బోధపడసాగాయి.

తెల్లవారకుండానో, తెల్లవారిన తరువాతో ఇంటికి రావడం తొమ్మిది గంటల దాకా పడుకుని, గాబరాగాలేచి గబగబా రెడీ అయి క్యాంప్‌వెళ్తే మళ్ళీ మర్నాడు ప్రొద్దున్నే దర్శనం.

కృష్ణప్రసాద్ అనే వ్యక్తి ఇలా మధ్యన వచ్చి మా యిద్దర్నీ విడదీయడం నేను సహించలేకపోయాను. అతని గురించి ఏమైనా చెప్పబోయినా వినే శాంతము నాలో లోపించింది.

మొత్తంమీద పదిరోజులూ, ఒక యుగంలాగా గడిచాక, ఒక శుభోదయాన ఏమీ ఎరుగని వాడిలాగా వచ్చి హాల్లో కూర్చొంటే అటు వెళ్ళాలంటేనే జుగుప్స కలిగింది.

''విజయా...తొందరగా రా—వాడు వెళ్ళిపోవాలని ఖంగారుపడుతున్నాడు''—బాత్‌రూమ్ తలుపు బాదారాయన.

ఇష్టమున్నా లేకపోయినా కొన్ని విధులు గృహిణికి తప్పవు.

''సారీ విజయగారూ...మళ్ళీ వద్దామనుకున్నా కుదరలేదు—మీకు డిన్నర్ బాకీ పడిపోయాను-మళ్ళీసారి తీర్చుకుంటాను''

''ఎందుకులెండి దానికి బదులు మావారికిచ్చిన పార్టీలు చాలు'' అని మనసులో అనుకొని 'ఫర్వాలేదులెండి' అని నవ్వేసి 'కాఫీ తెస్తా' ను అని లోపలికి వచ్చేసాను.


మా యిరువురి మధ్యా జరిగిన సంఘర్షణ అతనికి తెలుసోలేదో తెలియదుకానీ ఏమీ ఎరుగని వాడిలా మాట్లాడే అతని ప్రవర్తన మాత్రం ఆశ్చర్యం వేసింది.

''ఈసారి వచ్చేటప్పుడు మీ మిసెస్‌ని కూడా తీసుకురండి-మా యిద్దరికీ కాలక్షేపం అవుతుంది'' అన్నాను కాఫీ అందిస్తూ.

''అమ్మో...ఎంత దెబ్బ కొట్టారండీ... దానికెక్కడ కుదురుతుందండీ—మా బాబు ఒకడు కదా—వాడితో ఛీదర.''

ఇంకా వాదన పెరిగితే మర్యాదగా ఉండదని ''ప్రయత్నించండి'' అనేసాను. నిజానికి భార్యను పరాయి వ్యక్తుల దగ్గర 'అది' 'ఇది' అని సంభోదించే అతని సంస్కారాన్ని మరొక్క క్షణం భరించలేనన్పించింది.

రోజులు కృష్ణప్రసాద్‌ని గురించిన వాదన రానంతకాలం ప్రశాంతంగానే గడుస్తున్నాయి. కృష్ణప్రసాద్‌మాట వచ్చినప్పుడల్లా మావారు తాచుపాములాగా లేచేవారు. 'వాడి గురించి నీకేం తెల్సు?' అంటూ. కొత్తగా పెళ్లయింది. అయ్యో...వాళ్ళని ఎందుకు నా మూలంగా విడదీయడం—అంటూ మర్యాదగా ఒకరోజు పార్టీతో విడవకుండా రోజూ జలగలాగా పీడించిన అతని గురించి మీరు నాకు చెప్పనవసరం లేదులెండి!''



''మా అమ్మాయి మీకెలా వుందోగాని అబ్బాయిగారెలో వున్నారో తెలీడంలేదు బావగారూ...!''

''ఆరు నెలలు తర్వాత కన్పించినవాడు ఓనాల్గు రోజులుంటే నీకెందుకంత బాధ. నిన్నేం వండమన్నానా—వార్చమన్నానా ?''

''అలా చేసినా నాకేం బాధలేదు. సరదాగా ముగ్గురమూ కల్సి ఉండేవాళ్లం. కానీ ఇదేమిటి...? స్నేహితులు కలిస్తే తాగిరీరాలా? అదేనా స్నేహానికి లక్షణం?''

''కొంచెం తాగితేనే ఏ దుబ్బ వేసేస్తావ్—సరదాకి ఫ్రెండ్‌వస్తే కాస్త పుచ్చుకుంటే తప్పా ?''

''ఈ సరదాలే అలవాటుగా మారేది.''

''నా సంగతి నాకు తెల్సులే!''

ఈ విధంగా మూడోవ్యక్తి ప్రసక్తి మా జీవితాల్ని వేరుచేస్తున్నట్లుగా తోచి, రానురానూ అతని ప్రస్తావన తీసుకురావడం తగ్గించేసాను. నేను నా నోరు తగ్గించుకుని, అతనితో ముక్తసరిగా ఎప్పుడైతే మాట్లాడటం ప్రారంభించానో, తను మా ఇంటికి రావడమూ తగ్గించాడు. కానీ— నెలకి కనీసం రెండు సార్లు రావడం, వచ్చిన ప్రతిసారీ ఆఫీసు పని అంటూ వారం రోజులు తిష్ఠ వేయడం... ఇవి నాకు భరించరానివిగా తయారయ్యాయి. పుట్టింటికి అలిగి వెళ్లిపోవటం, నా అభిమతానికి విరుద్ధం— ఇంత చిన్న చిన్న వాటిని పట్టుకుని వచ్చిపోతానని బెదిరించి అలుసు కావడం అసలే యిష్టం లేదు వేరుగా వెళ్లి వొంటరిగా బ్రతకాలన్నా ఆర్థికమైన ఇబ్బంది లేకపోయినా, మానసికంగా సమ్మతి దొరకలేదు— ఈ విధంగా సుమారు నాలుగు నెలలు గడిచాయి పూర్వంలాగా మేము ఇద్దరమూ ఒకరిపట్ల మరొకరం చనువుగా ప్రవర్తించుకోలేక పోతున్నాం— ఏమయినా

నప్పచెప్పబోయినా అనవసరమైన వాదనా-బాధా- ఇవే మిగుల్తాయి.

"పెద్ద-చదువుకున్నావ్...ఇంత మాత్రం కల్చర్ తెలీదా?"

"హై సొసైటీ మూవ్‌మెంట్ ఇదేనా?"

"తాగొచ్చి విన్నేమన్నా చావగొడుతున్నానా?"

"ఇంత సంస్కారం తెలీనిదానివని తెలిస్తే పెళ్లి చేసుకోబోదును- నీకేం లోటుచేశాను? కూడా? గుడ్డా?"

కూడూ గుడ్డా కోసం ఆయన పంచన చేరినట్టు దెప్పి పొడుపు! ఈ అనవసరమైన వాగ్వివాదం ఇష్టంలేక వీలయినంత మౌనంగా గడిపేదాన్ని ఏనాడైనా కాస్త సరదాగా గడిపితే ఆ మర్నాటికే మా విషయం తెలిసిపోయిన వాడిలాగా దిగేసేవాడు క్రిష్ణప్రసాద్—...

## క్రీ తెరిగి వాత

మళ్లీ పాత కథే!

ఈ సమస్య వేరెవరూ వొడ్డుమీద కూర్చొని పరిష్కరించేది కాదు ... అందుకని నాకు నేనే మార్గాలు వెతకడం మొదలు పెట్టాను. ట్రాన్స్‌ఫర్ అయితే సమస్య సులభంగా పరిష్కారంఅవుతుందనిఅనుకుంటే అది చాలా తెలివితక్కువ ఆలోచనగా తోచింది. ఎందుకంటే రెండువందల మైళ్లలోపు బదిలీ అయితే ఎప్పుడూ మంచి కండిషన్‌లో ఉండే కారుంది. అంతకుమించి వెళ్లినా నెలకి రెండు సార్లు ఏదో వంకపెట్టి రావడాన్కి తగిన తెలివితేటలున్నాయ్-కారణం అతని హెడ్ ఆఫీస్ వైజాగే!

ఆలోచించి, ఆలోచించి వైరంపల్లు పరిస్థితులు సానుకూలపడవని గ్రహించగలిగాను.


అందుకే...కృష్ణప్రసాద్ క్యాంప్‌వంకన మా ఊరు వచ్చినప్పుడు వీలయినంత మామూలుగా మాట్లాడాను. రెండుపూటలు భోజనానికి పిలిపించాను. నాలో వచ్చిన మార్పు ఇరువురికీ సంతోషం కలిగించింది.

"ఏమిటండోయ్ ... ఇంత ఛేంజ్...నా పేరు చెప్తేనే ఎగిరిపడ్తారనే భయంతో ఉండేవాడిని..."

"నిజమేనండీ...ఆలోచించగా మారుతున్న కాలంతో మనమూ మారాలి. ముఖ్యంగా నాలాంటి ఆడవాళ్లు-నాకిష్టంలేని పని విదుటివ్యక్తి మానలేనప్పుడు — ఎందుకనవసరంగా గొడవ...అతని యిష్టప్రకారం నేను మారితే సరిపోతుందికదా!"

"ఎంతయినా అన్భమైన భారతనారి


# కుటుంబము అంతటికి 2 ఫోస్‌ఫోమిన్ టానిక్కు వలన ఆరోగ్యము కలుగును




## ఫోస్‌ఫోమిన్ ఐరన్

### స్త్రీల కోసం ఐరన్ టానిక్

శరీరములో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అదనంగా ఐరన్ సమకూర్చి. శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలో బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి. అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి. అలసటను దూరం చేస్తాయి. స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రథమ టానిక్—ఫోస్‌ఫోమిన్ ఐరన్.



## ఫోస్‌ఫోమిన్ విటమిన్

### కుటుంబము అంతటికి విటమిన్ టానిక్

పండ్ల రుచిగల టానిక్. ఆహారాన్ని హరించేందుకు మేలైనది. దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని సమకూరుస్తాయి. కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్— ఫోస్‌ఫోమిన్ విటమిన్.

ఫోస్‌ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

® SQUIBB® SARABHAI CHEMICALS LTD. ® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుకు ఉపయోగించుట ఎస్‌సిఎల్.

Shilpi SC-4A/75 tel

లాగా మాట్లాడారండి-నా మిసెస్‌ని మీ దగ్గరికి పంపిస్తాను — కాస్త బుద్ధి చెప్పకూడదూ?"

"బుద్ధి ఒకళ్ళు నేర్పితే వచ్చేదా చెప్పండి— స్వతహాః ఉండాలి కానీ..." అనేసాను నవ్వేస్తూ.

"చాలా థాంక్స్ విజయా...నిజంగా చాలా సంతోషంగా ఉంది - నిజంగా ఇన్నాళ్లకు నువ్వు నన్ను అర్థంచేసుకుని, నాకు నచ్చే విధంగా ప్రవర్తించావు. ఇన్నాళ్ళూ మనసులో ఎంత మదన పడ్డానో తెల్సా?"

"మదనపడినా మధువు మానలేకపోయారుగా."

"అదిగో మళ్ళీకోపం ... కృష్ణప్రసాద్‌కి ఇంట్లో సుఖంలేదు. వాడు వచ్చేదే దానికోసం అట్లాంటప్పుడు స్నేహితుడిగా వాడిని సంతోషపెట్టడం నా విధికదా!"

"అక్కడ దొరకదా ఈ తాగేరకం? ఇంట్లో శాంతి ఎలా ఉంటుంది ఇలాంటి మనిషిని భర్తగా పొందిన ఆడదానికి ?" ఇవన్నీ పైకి అనలేదు. మనసులో అనుకున్నాను. అనవసరమైన వాదనలు రాకుండా నన్ను నేను కంట్రోలు చేసుకుంటున్నాను.

రోజులు పైకి ప్రశాంతంగా గడుస్తున్నాయి. కృష్ణప్రసాద్ రాకపోకలు మామూలే! వచ్చిన మార్పల్లా...అదివరకు వీధుల్లోపడిన భాగోతం ఇప్పుడు ఇంట్లో! ఏ అర్ధరాత్రో తన బసకు వెళ్ళిపోయేవాడు-నాకు ఆశ్చర్యం కల్గించే విషయం ఈయన అతనితో తప్ప మరొకరితో ఇలాంటి మీటింగ్స్‌లో కలిసేవారు కాదు. దానిని బట్టి నేను గ్రహించినది అదంతా ఈ కృష్ణప్రసాద్ చలువే నని, అతనిపై ఉన్న అభిమానంతో తనకు ఇష్టం ఉన్నా లేకపోయినా ఈ విధంగా గడుపుతున్నారని!

"ఏమండోయ్...ఎక్కడికో వెళ్తున్నట్లున్నారు. మీ ఫ్రెండుగారు దిగారు. మిమ్మల్ని ఇంట్లోనే ఉండమన్నారు—" టెన్నిస్ రాకెట్ పట్టుకుని వెళ్ళబోతున్న వారితో చెప్పాను.

"అరే...చెప్పలేదేం ఇందాకే..." అంటూ స్కూటర్ తాళాలు చేతిలోకి తీసుకున్నారు.

"అతను ఒక్క పూటే ఉంటాడుట. ఏదో అర్జంట్ పనిమీద వచ్చాడుట-ఎక్కడికో వెళ్ళి వస్తానన్నాడు-సూట్‌కేస్ మనింట్లోనే ఉంచి వెళ్ళాడు—"

ఏ ముహూర్తాన సూట్‌కేస్ ఒకపూట ఆగడానికి వచ్చినప్పుడు పెట్టాడోకానీ తరువాత నుండీ వచ్చినప్పుడల్లా మా ఇంట్లోనే బస చేసేవాడు.

"ఇంత ఇల్లుండి...ఒక్కడివీ అక్కడెందుకు—? ఇక్కడే ఉండు! అని నేనే బలవంతం చేసానని" శ్రీవారి వ్యాఖ్య.

ఈవిధంగా అతని స్థానం మాయింట్లోకి మారిన తర్వాత అయిష్టంగానైనా రోజంతా అతనితో గడపవల్సి వచ్చేది. ఏం పనిమీద వచ్చేవాడో తెలియదుకానీ దరిదాపు రోజంతా యింట్లోనే ఉండేవాడు.

"వాడికి బోర్ కొట్టకుండా చూడు...నేను తొందరగానే వచ్చేస్తాను." అంటూ నామీద ఉన్న అపనమ్మకాన్ని వ్యక్తంచేసేవారు.

### ప్రశ్న ?

వద్దన్నా వస్తుంది
నిద్దుర — కా
వద్దన్నా అవుతుంది
ఆకలి — వేయ
వద్దన్నా వేస్తుంది
భయం — నాలుగోది
నేను చెప్పను.
ఇవి అందరికీ
అన్నిటికీ, ఒకటే
అయితే—
ఎవడు మానవుడు ?
ఏది జంతువు.

— పైడిపాటి సుబ్బరామశాస్త్రి

"అదేమిటండీ... నేను యింత మారినా నామీద మీకు నమ్మకం కుదరలేదా? నిజం చెప్తున్నాను కదా. మొదట్లో మిమ్మల్ని అనవసరంగా దెబ్బలాడినా, ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నాను" సిగ్గుతో తల వంచేశాను.

"గుడ్..." హుషారుగా స్కూటర్ స్టార్ట్ చేసేశారు. ఎంత తెలిసిన వాడైనా రోజంతా కబుర్లు చెప్పాలంటే విసుగ్గా అన్పించేది. ఇంకొక మనిషి ఉనికి. అలా ఇంట్లో గెస్ట్‌గా వున్నాడనే భావన ఏదోలా ఉంటుంది. "అందుకే కాలక్షేపంగా కార్డ్స్ ఆడ్దాం" అంటే కాదనలేక పోయాను. కాస్సేపు ఛెస్, మరీ తోచకపోతే కబుర్లు.

"ఏమిటండీ... ఏదో ఆఫీస్ పనిమీద వస్తూంటారనుకుంటున్నాను. ఒక అరగంట వెళ్లి వస్తారంతే. రోజంతా రెస్ట్. హాయిగా వుంది మీ జాబ్. మా వారికి రోజంతాచేసినా తరగని పని!"

"ఒక్క రోజులో పనంతా చేసేస్తే ఇక్కడ ఏ వంకన ఉండగలను చెప్పండి? మావాడంటారూ— సిన్సియర్ వర్కర్— కంపెనీ మెప్పులూ, మెహర్బాణీలూ వాడికి అక్కర్లేదు. వాడు ఏడాది కష్టపడి పనిచేసి సాధించే పనిని, ఫలితాన్ని, నేను ఒక్క రోజులో ఒకగంట కబుర్లతో సాధించగలను."

ఇలా సాగేవి మా సంభాషణలు—

"హాయిగా అతన్ని చూడండి. ఇంత కష్టపడి వీరు సాధించేది మంచం మీదనుండి కదలకుండా సాధిస్తాడు.

"ఉద్యోగం అంటూ రెక్కలు ముక్కలు చేసుకోడం మూలంగా మీకు కంపెనీ పొరగపెట్టినదేమిటి ? అతనికి తరగబెట్టిందేమిటి ?

ఇద్దరూ పేరుకి ఒకటే సంపాదనాపరులు. అతనేమో ఎంబాసిడర్‌లో ఫుల్ మోహనరంగా అంటూ తిరుగుతాడు. ఈ డొక్కు స్కూటర్ ఎప్పుడు నడుస్తుందో— ఎప్పుడు ఆగుతుందో అంతా దైవాధీనం. నెల జీతంలో మూడు వంతులు దీనికి మింగబెట్టినా తృప్తి లేదు. హాయిగా అమ్మేసి మీరూ కారు కొనకూడదూ?

ప్రొద్దున్న క్యాంప్‌కి బయల్దేరితే తినో తినకుండానో చీకటిపడ్తాంటే కొంప జేర్తారు—వచ్చాక కలిగిన అలసట — ఇవే మన జీవితాలు. అతను చూడండి — టైముకి టంచన్‌గా బల్లదగ్గరికి వస్తాడు. కావల్సినవి అడిగి మరీ చేయించుకుంటాడు. సరదాగా కబుర్లు చెప్తూ తింటాడు. పేకాట ఆడ్దాం రమ్మంటాడు — సినిమాకి వెళ్దామా? అంటాడు. ఎంతకిన్నీ, ఎక్కడికి వెళ్ళినా మీరు వెంట ఉన్నట్లు ఉంటుందా? ఎక్కడికి ప్రోగ్రాం వేద్దామన్నా ఊరు వెళ్ళిన మనిషి ఏ టైముకి వస్తారో తెలీదు-ఫ్రెండ్ సరదాల కోసం పెళ్ళాన్ని వదులుకోగలిగారు కానీ పెళ్ళాంకోసం ఒక్కరోజైనా ఆఫీస్ వర్క్ మానుకోగలుగుతున్నారా ?"

నాకు తెలియకుండానే సాధింపు మాటలు వచ్చేవి. దానికి సమాధానంగా క్యాంప్‌కి వెళ్ళే ముందు "చూడు విజయా. మీరు ఎక్కడి

కైనా వెళ్తే చీటి రాసిఉంచు – క్యాంప్‌నుండి వచ్చాక నేనూ వస్తాను" అనేవారు. ఆయన నమ్మకానికి మనసులో జోహారు అర్పించా లనిపించేది. కానీ ఎక్కడికీ వెళ్ళకుండా ఇంట్లోనే ఉండేదాన్ని.

"అదేం ఎక్కడికో వెళ్తారేమో ననుకున్నాను"

"అతను అలాగే అన్నారు కానీ మీరు లేకుండా వెళ్తే సరదా ఏముంటుంది చెప్పండి? అతనికేం మీరుకాకపోతే ఇంకో ఫ్రెండుతో గడుపుతాడు - అయినా పాపం ఆయనెందుకు లెండి అనవసరంగా అనడం సినిమాకి వెళ్దాం అనే అన్నారు. నాకే వెళ్ళబుద్ధి కాలేదు."

ఎక్కడికి వెళ్ళాడో కృష్ణప్రసాద్ ఇంకా రాలేదు. ఈయన అతనికోసం వెయిట్ చేస్తూ పేపర్ చూస్తున్నారు.

"ఏమండోయ్ చెప్పడం మర్చిపోయాను మీ ఫ్రెండ్ సినిమాతీస్తే నన్నే మ్యూజిక్ డైరెక్టర్‌గా పెడ్తాడుట" అన్నాను నేను. అంతకుముందు ఒకటి రెండుసార్లు నేను కూనిరాగాలు తీస్తుండగా అతను రావడం నేను పాట ఆపేయడం పాడమని అతను అనడం, ఏదోవంకన నేను తప్పించుకోవడం జరిగాయి.

"నీపాట విన్నాడా? ఎప్పుడూ పాడ లేదుగా?" ఆశ్చర్యంగా అడిగారు శ్రీవారు.

"తిరిగ్గా కూర్చొని పాడ్తేనే వినాలేమిటి? అతను తన రూమ్‌లో కూర్చున్నా, నేను

## కీలెరిగివాత

వంటింట్లో ఉన్నా వినిపిస్తుంది కావాలను కుంటే. ఈ విషయంలో మీకంటే అతనే నయం. ఎదురుగా కూర్చొని పాడినా విన బడదు మీకు!" నిష్టూరంగా అన్నాను.

"అయినా పరాయి మనిషి ఇంట్లో ఉంటె కూనిరాగాలెలా వస్తాయి నీకు?" కాస్త కోపం ధ్వనించింది.

"కూనిరాగాలు కావాలంటేనే వస్తా యేమిటి? అలవాటది!" పెంకిగా అన్నాను.

"మంచి అలవాటే – అతనే మనుకుం టాడు?"

"ఏమనుకుంటాడో మీరే చెప్పండి!"

"పరాయి మొగాడు ఇంట్లో ఉండగా ఒంటరిగా ఉన్న ఆడది కూనిరాగాలుతీస్తే అర్థం ఏమిటి?"

"అలాంటి అర్థాలూ, పెడర్థాలూ నాకు తెలియవులెండి!"

"అతన్ని గురించి నాకంటే నీకే బాగా తెల్సినట్లు మాట్లాడుతున్నావే!"

"ఎవరి గురించయినా అర్థమవుతుంది ఒక్క మీ గురించి తప్ప!' విసురుగా లోపలికి వెళిపోయాను...

ఇది జరిగిన ఒక పావుగంటకు కృష్ణ ప్రసాద్ కారు శబ్దం వినిపించింది.

పతీసారిలాగా మా వారు నాకోసం గావు కేకలు పెడ్తూ; అది అందించు, ఇది అందించు అంటూ హడావుడి చేయలేదు. సుమారు తొమ్మిది గంటలవు తూండగా "భోజనాలు వడ్డించు" అన్నారు ఏగోడతోనో చెప్తున్నట్లు. నాకు తెలీకుండా మరెవరైనా వచ్చారా? అని అటూ ఇటూ చూసాను. ఎవరూ లేరు. "అయితే కోపం ఇంకా తగ్గలేదన్నమాట" అనుకుంటూ డైనింగ్ హాల్‌లోకి నడిచాను.

"మిసెస్ చెస్‌లో ఎక్స్‌పర్ట్‌లా...మూడు సార్లు చిత్తుగా ఓడిపోయాను..." నన్ను చూస్తూనే గుర్తొచ్చిన వాడిలాగా అన్నాడు కృష్ణప్రసాద్.

ఆయన ఏమీ మాట్లాడకుండా ప్లేట్ దగ్గరికి లాక్కొన్నారు.

"ఏమండీ కృష్ణప్రసాద్‌గారూ... రేపు వెళ్ళిపోతున్నానంటున్నారు.. ఈసారి ఇంత తక్కువ 'స్టే' పెట్టుకున్నారేం ?" వద్దంటున్నా కూరవేస్తూ అడిగాను.

"వెళ్ళిపోవాలండీ... ఎంత వద్దనుకున్నా కంపెనీ సొమ్ముతిని బ్రతుకుతున్నందుకు కాస్త పనిచేయాలి కదండీ...అయినా ఎంత... మళ్ళీ పదిరోజుల్లో ఎలాగూ రావాలి."

"నేనో చిన్న సలహా చెప్పనా...మీరు మకాం ఈవూరు మార్చి అప్పుడప్పుడు ఆ ఊరే క్యాంప్ వెళ్తేసరి. మీకూ బావుంటుంది మాకూ బావుంటుంది" అన్నాను నవ్వుతూ.

"బలేవారండీ... మాదారా...మీ ఆనిడ సలహా.. అయినా బలేమాట్చెప్పారు. అదృష్ట వంతులివి. మొదటిసారి చూసి-రెండోసారి


# నూతన శుభోదయము

పట్టుచీరలు తయారుచేయుటలో ప్రసిద్ధిగాంచిన M/s.D.N. మల్లికార్జున్ & బ్రదర్, ధర్మవరం.వారు అందించు శుభవార్త.

మా నూతన వస్త్ర విక్రయశాల

## "లక్ష్మీ శిల్క్ బజార్"

బిషన్‌లాల్ మార్కెట్టు, తిలక్‌రోడ్డు, అబిడ్స్ హైదరాబాద్ లో 24-10-75 తేదీ ప్రారంభించబడును.

వివాహములకు, వినోదములకు, విలాసములకు, విహారములకు, వేడుకలకు.
సత్కారములకు, సంభావనలకు, ఉత్సవములకు, ఊరేగింపులకు.

ఉపయోగపడు అందమైన, ఆకర్షణీయమైన ధర్మవరం, కంచి, బెనారస్, బెంగుళూరు, ఆరణి, గద్వాల్, చినాన్, షిఫాన్, జార్జెటు, నైలాన్, నైలెక్స్, మల్‌మల్ ప్రింటెడ్, కోయంబత్తూరు, మధుర చుంగిడి, కళాక్షేత్ర, శాంతినికేతన్, చీరలకు పేరుపొందిన మా విక్రయశాలకు దయచేయుదు.

వస్తే ముఖం పగిలేలా తలుపు లేస్తుందను కున్నాను — అలాంటిది...ఇప్పుడు...ఏవయినా మావాడు లక్కీఫెలోలెండి. అందరు ఆడ వాళ్ళూ మీలాగా ఉండరండీ ! మొగుడు కాస్త ఒక్కసారి కంపెనీసేక్‌కాస్త పుచ్చు కుంటేనే కొంపలంటుకు పోయినట్లు ఏడ్చే స్తారు. అంతేనండీ...వాళ్ళకు చదువులొస్తు న్నాయి కానీ సంస్కారం అబ్బడం లేదండీ" నవ్వుతూ అన్నాడు కృష్ణప్రసాద్.

మర్నాడు కృష్ణప్రసాద్ బయల్దేరే హడా వుడిలో సూట్‌కేస్ సర్దుకుంటున్నాడు— మాటలు విన్పిస్తున్నాయి.

"మళ్ళీ ఎప్పుడు వస్తానన్నావ్?"

"ఇవాళ 'సెకండ్' కదూ... మళ్ళీ థర్టీన్త్ నాటికి వస్తాను— లేకపోతే నాకు తోచవద్దూ?"

"అదిసరే అనుకో... మేం పదిన బయ ల్దేరి గుంటూరు వెళ్దామనుకుంటున్నాం.... ఒకవేళ నువ్వు వస్తే ఇబ్బంది పడ్తావని..."

"ఐసీ. అయితే కొన్నాళ్ళు పోస్టుపోన్ చేసుకుని ఏ ఇరవైనో వస్తాను."

"తప్పనిసరి పని అయితే అలాగే రా— కానీ బహుశ నేను వన్ మన్త్ లీవ్‌పెడ్తాను. విజయ ఒకటే పోరు. ఏ ఊరూ తిప్పలేదనీ— అలాగే మెడ్రాస్, బెంగుళూర్ వెళ్దామని ఐడియా—"

"అలాగే... ఐతే మీరు ఊర్నుంచి వచ్చాకే కలుస్తాను. ఈలోగా కొంపలుమునిగే పన్లు ఏముంటాయి. నీకు తెల్సుగా... నేను వచ్చేదే మీకోసం!" అంటూ కారు స్టార్ట్ చేశాడు కృష్ణప్రసాద్.

ఇంక ఆ తరువాత కథ నేను రాయనవసరం లేదు. ఇంటింటా వుండే కథే— మేం గుంటూరు కాదుకదా పక్కనున్న అనకా పల్లికిగాని ఆఖరికి సింహాచలం కూడా వెళ్ల లేదు—రోజులు గడిచి పోతున్నాయి— మామూ లుగా కాదు— చాలా సరదాగా— సంతోషంగా. ఏవూళ్ళు తిరగకపోయినా సంతోషంతో ఎందుకు ఉప్పొంగి పోతున్నానో అని పాఠకులు ఆశ్చర్య పోవచ్చు— దానికి కారణం— మొగవాడి సంస్కారంమీద నాకున్న విశ్వాసాన్ని మావారు వృథా చేయనందుకు. కృష్ణప్రసాద్ మా యింటికి రాలేదు— ఇంక ఎప్పటికీ రాడని నాకు తెల్సు. పాపం... అమాయకుడు కృష్ణ ప్రసాద్ !

# చక్రపాణిగారు

చక్రపాణిగారు చాలా సన్నగా పొడుగ్గా ఉండేవారు. "ఇంత సన్నటి మనిషిలో ఏమి వోపిక ఉంటుంది ?" అనిపించేవాళ్లకి ఆయన వ్యక్తిత్వం అన్ని విధాలుగా నూ ఆశ్చర్యం కలిగిస్తూ ఉండేది. కావాలని ఒక రకం విసురు యాసతో మాట్లాడేవారు ఆయన. దీని వెనుక ఎంత చదువు, ఎంత విచక్షణతో కూడిన జ్ఞానం ఉందో క్రమంగా కానీ తెలిసేదికాదు ఆయనతో పరిచయం కలిగిన వాళ్లకి. సుమారు పాతిక సంవత్సరాల క్రింద ఈ విలేఖరి ఆయన్ని మొదటిసారిగా ఒక సినిమా 'ప్రివ్యూ' లో చూశాడు. అప్పట్లో 'సాంఘికాలు' అందులో నూ తెలుగులో సాంఘికాలు చూసే అలవాటు ఈ విలేఖరికి తక్కువగా ఉండేది. ఇప్పటిలాగ ఆ రోజుల్లో 'సినిమా వాళ్లు' ఒక అభిజాత్య వర్గం కాలేదు; చక్రపాణి గారంటే మాత్రం ఎందరో పుస్తకాలు చదివేవాళ్లలాగ ఈ విలేఖరికి గౌరవం ఉండేది. ఆయన్ని కలవటం అంటే కొంచెం గొప్పగానే కూడా తోచింది. బెంగాలీలో నుంచి చక్కగా తెలుగు చేసే చక్రపాణిగారు మధ్య సర్కారు జిల్లాల మనిషి అని తెలుసుకాబట్టి (ఆ రోజుల్లో) ఆయన పొడుగు చేతుల షర్టు, గూడకట్టు కాస్త "నిరాశ" కలిగించిన మాట నిజం. ఆయన అంత కలుపుగోలుగా మాట్లాడ లేదని కూడ అప్పుడు అనిపించింది. ఇవన్నీ ఎంత పొరపాటుగా అనుకున్నానో తర్వాత, తర్వాత తెలిసిపోయింది. అసలు ఆయన కొంచెం మొహమాటం. (ఇంగ్లీషులో దీనిని 'షయ్' అని అనువాదం చేస్తే అపార్థాలు ఉండవు!) మనిషి అయి వుండాలి. అందుకనే విడంబనం అంత తొందరగా రాదు. ఒకసారి అవతలివాడితో చనువుగా మాట్లాడటానికి నిశ్చయించుకున్న తర్వాత ఆయన వ్యక్తిత్వం ప్రభావం బయట పడనిచ్చేవారు ఆయన — అంటే బుద్ధిపూర్వకంగా అని కాదు ! అది సహజంగా బయటపడే ప్రభావమే.....

ఇప్పుడు "మాండలికా" లుగా చెప్పబడు తున్న భాషలో కథలు రాయటం మంచిది కాదని చక్రపాణిగారు అనేవారు. రేడియో, సినిమాల ద్వారా ఒక రకం భాష బాగా



శ్రీ చక్రపాణిగారు సెప్టెంబరు 24 తెల్లవారు ఝామున మద్రాసులో అంతిమ శ్వాస తీసుకున్నారు

ప్రచారంలోకి వచ్చింది. వస్తోంది — దాన్నే వాడాలని ఆయన అనేవారు. హాస్యంకోసం, కొన్ని సందర్భాలలో 'యాస' (ఏవరికి) భాషలు వాడచ్చు. కాని కథ చెప్పటానికి దాన్ని వాడటం బాగా ఉండదని ఆయన అభిప్రాయం. రచయితగా చక్రపాణిగారు ఈ అభిప్రాయానికి అనుగుణంగానే నడుచుకున్నారు. సినిమాలలో మొత్తం మీద అందరూ ఇదే పని చేస్తున్నారు ! ("ఇదంతా వ్యాపారం వల్ల వచ్చింది !" అని అనంతపురానికి 'చెందిన' ఒకాయన ఈ విలేఖరితో వేడిగా వాదించేవారు. ఇది నిజమే కావచ్చుకాని ఫలితం మాత్రం ఒకటే !) పత్రికలు, సినిమాలు, రేడియో — వీటన్నిటిద్వారా ఒకరకం సర్కారు జిల్లాల తెలుగుకి మంచి ప్రచారం వచ్చేసింది. చక్రపాణిగారు దీనిని నిలబెట్టా లనే వాదించేవారు. (పక్షపాతం వల్లనే అయినా ఆయన వాదం ఈ విలేఖరికి బాగా నచ్చింది !) ఆయన కొన్నెప్పుడు — ఈ మాట తప్పని కొందరు అంటారు. కాని ఇదీ ఒక ఉప-ప్రాంతపు యాస భాషలో వాడేదే ! — ఒకరకంగా మాట్లాడేవారు. అదీ తెచ్చిపెట్టుకున్నదేనని విన్నవాళ్ళకి అనిపించేది ! ఎందుకంటే, చక్రపాణిగారు చాలా ఎక్కువ చదువుకున్నవారు. ఆయనకి తెలిని విషయాలు చాలా తక్కువ. ఆయనకి ఏమిటేమిటో సంగతులు జ్ఞాపకం ఉండేవి. రాజకీయాలు; సినిమాలు, పుస్తకాలు, చరిత — ఒకటేమిటి దేనిగురించి మాట్లాడినా ఎన్నో కొత్త విషయాలు చెప్పేవారు.

(౬0వ పేజీ చూడండి)